# ప్రజావాణిలో మరోసారి వినతి పత్రం

**కబ్జాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**




**గాంధారి, ఆగస్టు 17:(మహా ప్రభ)**
బీడీ కార్మికుల ఇంటి స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.
సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ప్రజావాణిలో సోమవారం మరోసారి వినతి పత్రం సమర్పించారు.
తహసీల్దార్ రేణుక చౌహన్, ఎంపీడీవో రాజేశ్వర్ తో పాటు మండల అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**ఘటన వివరాలు:**
జువ్వాడి గ్రామ శివారులోని సర్వే నం. 109, 110 భూములను 2010లో ఉత్తనూరుకు చెందిన సంజీవరావు వెంచర్ ప్లాట్లుగా మార్చి విక్రయించారు. గాంధారి మండలానికి చెందిన సుమారు 300 మంది బీడీ కార్మికులు ఇక్కడ ఇంటి స్థలాలు కొనుగోలు చేశారు. ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు ఈ స్థలాలను కబ్జా చేసి ట్రాక్టర్లతో దుక్కి దున్ని పంట వేశారని బాధితులు ఆరోపించారు. తమ స్థలాలను కాపాడాలని, కబ్జాదారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

**బాధితులు**
లక్ష్మణ్, శ్రీనివాస్, శివ, శ్రీను, శంకర్, సాయిలు, సంతోష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# కండక్టర్ కు అండగా నిలిచిన డిపో యాజమాన్యం

**దేవరకొండ ఆగస్టు 17( మహాప్రభ )**





డ్యూటీలో ఉన్న కండక్టర్‌పై దాడి జరిగి తలకు గాయమైన విషయం బాధాకరం. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన డిపో మేనేజర్ డి. విజయకుమారి వెంటనే స్పందించి, గాయపడిన కండక్టర్‌ను తమ వెంట తీసుకొని అంగడిపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడం, కేసు నమోదు ( ఎఫ్ . ఐ.ఆర్) చేయించడం జరిగింది కార్మికుడికి ఇబ్బంది వచ్చిన సమయంలో అధికారులు బాధ్యతగా స్పందించి, బాధిత ఉద్యోగికి అండగా నిలవడం ఉద్యోగుల్లో భరోసాను పెంచుతుంది. ఉద్యోగుల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణ విషయంలో యాజమాన్యం తీసుకున్న ఈ చర్య మంచి సందేశాన్ని ఇస్తుంది అన్నారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. విధి నిర్వహిస్తున్న ప్రతి డ్రైవర్, కండక్టర్‌కు భద్రత కల్పించడం అందరి బాధ్యత అని అన్నారు కార్మికుడి కష్టంలో అండగా నిలిచే యాజమాన్యం --- ఉద్యోగుల భద్రతకు భరోసా! కల్పిస్తుందని అన్నారు కండక్టర్‌కు న్యాయం జరగాలి... బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి వారు అన్నారు

# కాళ్లకల్‌లో మంత్రి వివేక్‌కు ఘన స్వాగతం పలికిన చిట్కుల మహిపాల్ రెడ్డి

**బంగారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి వివేక్ గారు**

**తూప్రాన్, ఆగస్టు 17, (మహా ప్రభ)**
మెదక్ జిల్లా కాళ్లకల్ వద్ద జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ వివేక్ గారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ నేతృత్వంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు కాళ్లకల్‌కు తరలివచ్చి మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ గారికి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేసి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం మంత్రి వివేక్ గారు కాళ్లకల్‌లోని బంగారమ్మ దేవాలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి వివేక్ గారికి ఆశీర్వచనాలు



అందించారు. మంత్రి వివేక్ గారికి స్వాగతం పలకాలని చిట్కుల మహిపాల్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు తూప్రాన్, మనోహరాబాద్ మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో కాళ్లకల్‌కు చేరుకున్నారు. దీంతో కాళ్లకల్ ప్రాంతం కాంగ్రెస్ శ్రేణుల సందడితో కళకళలాడింది. ఈ సందర్భంగా నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా వివేక్ గారు జిల్లాకు వస్తున్న సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలకడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తూప్రాన్, మనోహరాబాద్ మండలాల నుంచి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులతో కాళ్లకల్ ప్రాంతంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. మంత్రి వివేక్‌కు ఘన స్వాగతం పలికిన కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో తూప్రాన్, మనోహరాబాద్ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద, మధ్యతరగతి పిల్లలకు నాణ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం

**మనోహరాబాద్ ఆగస్టు 17,(మహాప్రభ)**
పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి, వారు తమ కాళ్లపై తాము నిలబడేలా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి, మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో రూ. 3.25 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) నూతన భవనాన్ని, అలాగే చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో నిర్మించిన కేజీబీవీ భవనాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. అనంతరం కేజీబీవీ విద్యార్థినులతో మంత్రి సమావేశమై విద్యాలయంలో అందుతున్న విద్య, వసతులపై ఆరా తీశారు. బాలికల విద్యను బలోపేతం చేయడంలో భాగంగా ప్రభుత్వం అనేక మౌలిక వసతులు కల్పిస్తూ కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యార్థినులకు ఇంకా ఏవైనా



సౌకర్యాలు అవసరమైతే వాటిని మెరుగుపరిచేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, పేదల పక్షపాతిగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లారు. విద్యాలయాల్లో అవసరమైన అదనపు వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అన్ని రకాల మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకుని జిల్లా, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిరంతరం పర్యవేక్షిస్తున్నాం: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ కేజీబీవీల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తికావడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుతున్నాయా లేదా అనే అంశంపై ఏపీసీలు, కోఆర్డినేటర్లు, డీఈఓ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించే విషయంలో జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కేజీబీవీ సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల రద్దుకు కాంగ్రెస్ కుట్ర

**- అంటున్న బీఆర్ఎస్ శ్రేణులు**

**-పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి అండగా నిలిచిన పథకాలను కొనసాగించాల్సిందే**

**-దేవరకద్రలో బీఆర్ఎస్ శ్రేణుల శాంతియుత ధర్నా.. ఎమ్మార్వో, ఎంపీడీవోకు వినతిపత్రం**

**దేవరకద్ర, ఆగస్టు 17 (మహా ప్రభ):**
పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ దేవరకద్ర మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఆందోళన చేపట్టారు. మండల బీఆర్ఎస్ నాయకులు జెట్టి నరసింహారెడ్డి, శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో శాంతియుత ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ జెట్టి నరసింహ రెడ్డి, మాజీ



మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, కొండారెడ్డి, ఉప్పిల్ల వెంకట్‌రాములు, దొబ్బలి ఆంజనేయులు, కురువ రాధాకృష్ణ, వడ్డే కొండల్, గౌస్, అడ్డు గద్దెగూడెం గురుప్రసాద్, చల్మారెడ్డి తదితరులు మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాకు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. హైకోర్టును సాకుగా చూపుతూ లక్షలాది నిరుపేద కుటుంబాలకు అందుతున్న సంక్షేమాన్ని దూరం చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వారు మండిపడ్డారు. పేద కుటుంబాలపై ఆడపిల్లల వివాహ భారం పడకూడదనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాలను ప్రారంభించారని గుర్తుచేశారు. రూ. 51 వేల ఆర్థిక సహాయంతో ప్రారంభమైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అనేక నిరుపేద కుటుంబాలకు వివాహ సమయంలో ఆర్థిక సహాయం అందిందని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని మరింత పెంచడంతో పేద కుటుంబాలకు ఈ పథకాలు మరింత అండగా ఉంటుందని అన్నారు

# విద్యుత్ షాక్‌తో ఒడిశా కార్మికుడు మృతి

**తూప్రాన్, ఆగస్టు 17, (మహాప్రభ)**



తూప్రాన్ మండలం నాగులపల్లి శివారు ప్రాంతంలోని హల్దీ వాగు పరిసరాల్లో విద్యుత్ షాక్‌కు గురై ఒడిశాకు చెందిన ఓ యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు ఒడిశాకు చెందిన మురుము చైతన్ (30) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు గల పూర్తి కారణాలు, ప్రమాదం జరిగిన పరిస్థితులపై విచారణ కొనసాగుతోందని ఎస్ఐ గంగరాజు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# ప్రజవాణిలో దరఖాస్తులు అందజేత

**పాపన్నపేట, ఆగస్టు 17( మహాప్రభ**





కొడపాక గ్రామంలో శిథిలావస్థలో ఉన్న నీటి ట్యాంకును కూల్చేయాలని గ్రామస్థులు ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. సోమవారం పాపన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మిన్పూర్ గ్రామంలో అమిన్ కుంట కింద కాలువ,కల్వర్టు సరి చేయాలని గ్రామస్తులు దరఖాస్తును అధికారులకు అందజేశారు. తహశీల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీఓ విష్ణువర్ధన్,హౌసింగ్,విద్యుత్ ఏఈలు అరుణ్,నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# దేవరకద్ర ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**దేవరకద్ర: ఆగస్టు 17 మహాప్రభ**
దేవరకద్ర పట్టణంలోని శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో నాగుల పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి నాగదేవతకు భక్తులు పాలు, పూలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నాగదేవతను పూజిస్తే కుటుంబానికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు



కలుగుతాయని భక్తులు విశ్వసించారు. వేడుకల సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి శివానంద చారి. ఆలయ అర్చకులు భూషణ్ స్వామి నాగరాజు స్వామి

# యూసుఫ్ పేటలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**పాపన్నపేట ఆగస్టు 17( మహా ప్రభ )**
పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో సోమవారం రోజు నాగుల పంచమి సందర్భంగా మహిళలు రాజిరెడ్డి అమ్మవారు లక్ష్మీనర్సమ్ నిర్మించిన నాగులమ్మ గుడిలో యూసుఫ్ పేట,అరెపల్లి గ్రామాలకు చెందిన భక్తులు ఉదయాన్నే పూజలు,అర్చన కార్యక్రమాలు నిర్వహించారు.అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, కొబ్బరికాయలు పాలతో అభిషేకం చేశారు.ఆలయ పూజారి మంగలి అరవింద్ పూజలు నిర్వహించగా, ఈకార్యక్రమంలో తీగల అంజగౌడ్,సంగారెడ్డి పేట యాదమ్మ,తీగల అవనమ్మ, తీగల రామ గౌడ్,తీగల సంగీత,ఉబిది ,విక్రమ్ రెడ్డి,సంజీవ రెడ్డి,గడ్డమీద సంగ్రాశీ, తదితరులు పాల్గొన్నారు.


## మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ చాకలి మహేష్ కు ప్రత్యేక అభినందన



**తాడ్వాయి,ఆగస్టు17(మహాప్రభ**
కామారెడ్డి జిల్లా ఉపసర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కన్కల్ గ్రామ ఉపసర్పంచ్ చాకలి మహేష్‌ను, బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం మహేష్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టిన చాకలి మహేష్, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ఉపసర్పంచ్ల హక్కులు, అభివృద్ధి కోసం ధైర్యంగా పనిచేయాలని ప్రోత్సహించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్కల్ గ్రామ సర్పంచ్ మైలారం రవీందర్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, తాడ్వాయి మండల మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెల్మ రవీందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కపిల్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గృహనిర్బంధం

**-కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్‌పై నిరసనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసుల చర్యలు**



**ఎల్లారెడ్డి, ఆగస్టు 17, (మహాప్రభ)**
కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపిస్తూ సోమవారం లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు జాజాల సురేందర్‌ను పోలీసులు గృహనిర్బంధం చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. సోమవారం నిర్వహించనున్న ధర్నాకు జాజాల సురేందర్ హాజరుకావాల్సి ఉండగా, ఆయనను అడ్డుకునేందుకు పోలీసులు గృహనిర్బంధం చేశారని ఆరోపించారు. అనంతరం సదాశివనగర్ మండలంలోని బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు, కామారెడ్డి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వెళ్లేందుకు ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యేను పోలీసులు బయటకు వెళ్లనీయకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ లింగంపేట్‌లో ధర్నాకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొంటూ, పోలీసుల చర్యలను ఖండించారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర నిరసన వ్యక్తమైంది.


## తూప్రాన్ కెసిఆర్ నగర్‌లో ఘనంగా నాగపంచమి వేడుకలు

**-ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు**



**తూప్రాన్ ఆగస్టు 17,(మహా ప్రభ)**
తూప్రాన్ కెసిఆర్ నగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీలో ఎల్లమ్మ దేవాలయం వద్ద ఘనంగా నాగ పంచమి వేడుకలలో పాల్గొన్న మహిళలు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక నియమ నిష్ఠలతో పూజలు చేశారు అమ్మవారికి పసుపు కుంకుమ తదితర కానుకలు పుట్టలో పాలు గుడ్డు బెల్లం సమర్పించారు నమ్మినవారు కొంగు బంగారం సమర్పిస్తారని ప్రగాఢ నమ్మకం ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు చేశారు గ్రామ సందర్శకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి విశేష స్పందన.. 14 వినతుల స్వీకరణ






**పెద్దవంగర, ఆగస్టు 17: (మహాప్రభ)**
ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని ఎంపీడీవో వెనుకదాసుల సురేష్ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన మండలస్థాయి ప్రజావాణిలో 14 వినతులు అందాయి. సంక్షేమ పథకాలు, పింఛన్లు, భూ సమస్యలు, విద్యుత్, రహదారులు, సాగునీటికి సంబంధించిన సమస్యలను ప్రజలు అధికారులకు వివరించారు. మందపురి సతీష్ తన భూమి పట్టాపాస్‌బుక్‌లో సర్వే నంబర్ తప్పుగా నమోదైందని, వివరాలను సరిచేయాలని కోరారు. కొరిపల్లికి చెందిన ఎర్ర యాదయ్య పంటలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. శంకర్‌తండాకు చెందిన దివ్యాంగుడు గుగులోత్ లాలూ నిలిచిపోయిన పింఛన్‌ను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ బలభద్ర వినోద్‌కుమార్, వ్యవసాయాధికారి స్వామినాయక్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని వినతులను స్వీకరించారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని నిలిపివేస్తే ఊరుకునేది లేదు

**-రాస్తారోకోలో బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్‌కుమార్**



**ఎల్లారెడ్డి, ఆగస్టు 17, (మహాప్రభ)**
కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేస్తే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్‌కుమార్ హెచ్చరించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాలతో సోమవారం ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పథకం ప్రకారమే నిలిపివేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్న సంక్షేమ పథకాలను కూడా రద్దు చేసే పరిస్థితి తీసుకొస్తోందని విమర్శించారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం అందించాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయలేని పక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని కోరారు. దాదాపు గంటపాటు కొనసాగిన ధర్నా, రాస్తారోకోతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జలంధర్‌రెడ్డి, ఎగుల నర్సింలు, పటేల్ సాయిలు, బొగ్గుల సాయిలు, ఎరుకల సాయిలు, శ్రవణ్, పాల్ద నారాయణ, రవి, నాగం రాజయ్య, మల్లారెడ్డి, దయాకర్, బబ్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే చేయూత

**-సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.17 వేల ఆర్థిక సాయం**



**ఎల్లారెడ్డి, ఆగస్టు 17, (మహాప్రభ)**
అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆపరేషన్, వైద్య ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సోమార్పేట గ్రామానికి చెందిన కుమ్మరి సిరియాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.17 వేల ఆర్థిక సాయం అందింది. సిరియాల పరిస్థితిని తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కును సోమవారం ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సోమార్పేట సర్పంచ్ కురుమ పాపయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బెస్త బద్రితో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. చెక్కు అందుకున్న సిరియాల మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.17 వేల సాయం అందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆపదలో ఉన్న పేదలకు ప్రభుత్వం, ఎమ్మెల్యే అండగా నిలవడం అభినందనీయమని పేర్కొంటూ ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం "జై కాంగ్రెస్.. జై మదన్ అన్న" అంటూ నినాదాలు చేశారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**తాడ్వాయి ఆగస్టు17(మహాప్రభ)**
కన్కల్ గ్రామంలో సోమవారం కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడు సరుసని భూపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ మైలారం రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ చాకలి మహేందర్, జిపిఓ మినేష్, చేతుల మీదుగా లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆడపిల్లల వివాహ సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి...

**-ప్రభుత్వం బాధ్యత వహించాలి...**

**-మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి.**



**పాపన్నపేట.అగస్ట్. 17( మహా ప్రభ )**
ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంతో పాపన్నపేట గ్రామపంచాయతీ కారోబార్ ఆకుల కృష్ణ ప్రాణం పోయిందని, దీనికి ప్రభుత్వం బాధ్యత వహించి కుటుంబాన్ని ఆదుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల మండల పరిధిలోని యూసుపేట శివార్ లో రోడ్డు ప్రమాదంలో మరణించిన కరోబారు ఆకుల కృష్ణ కుటుంబ సభ్యులను, సోమవారం నాడు పాపన్నపేటలో పరామర్శించి ఓదార్చారు. సందర్భంగా మాట్లాడుతూ మెదక్ నుండి పాపన్నపేట ప్రధాన రహదారి అక్కడక్కడ గుంతల మయమైంది. ఈ గుంతలతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఆకుల కృష్ణ ప్రమాదానికి రోడ్డు గుంతే ప్రధాన కారణమన్నారు. ఈ ప్రమాదానికి ప్రభుత్వం బాధ్యత వహించి కృష్ణ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.పంచాయతీలో కారోబార్ గా కృష్ణ విధులు నిర్వహిస్తు మరణించినందున పంచాయతీరాజ్ శాఖలో కానీ , ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ లో కానీ కృష్ణ భార్యకు ఉద్యోగం కల్పించాలన్నారు. వీరి వెంట బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోతే దార్ మల్లన్న. మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మహిపాల్. మాజీ ఏడుపాయల డైరెక్టర్లు కిషన్ రెడ్డి. సుంకరి కృష్ణ. కుమ్మరి పోచయ్య. నాయకులు . బి కొండ రాములు. బాల్ రాజ్. రంగంపేట శీను. టప్ప రాములు. తదితరులు ఉన్నారు..

## నర్సాపూర్ నుండి యాదాద్రికి కొత్త బస్ సర్వీస్ ప్రారంభించిన జిల్లా సర్పంచ్ లఫోరం ఉపాధ్యక్షులు బి సంధ్య రామకృష్ణారావు

**-యాదాద్రి ట్రస్ట్ బోర్డు మెంబర్ మంగళపర్తి మణికొండ ఆధ్యాత్మిక సేవలో మరో ముందడుగు**



**నర్సాపూర్ ఆగస్టు 17,(మహాప్రభ)**
నర్సాపూర్ నుండి యాదగిరిగుట్టకు నూతన బస్ సర్వీస్ ను ప్రారంభించిన జిల్లా సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు బి. సంధ్య రామకృష్ణారావు యాదాద్రి ట్రస్ట్ మెంబర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత సామాజిక సేవలతో పాటు ఆధ్యాత్మిక సేవలో సేవలందిస్తూ మంగళపర్తి గ్రామంలో నూతన బస్ కు హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజ నిర్వహించిన పురోహితులు యమ వరం వెంకటేశ్వర శర్మ ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షు నరేందర్ రెడ్డి మండల నాయకులు గ్రామ ప్రజలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## మిడ్జిల్ లో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**మిడ్జిల్,ఆగస్టు 17,(మహాప్రభ)**
మిడ్జిల్ మండల కేంద్రంలో నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయం లో మరియు నాగదేవత విగ్రహాలకు భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నాగదేవత విగ్రహాలకు పంచామృతాలు, పాలతో అభిషేకాలు చేసి, పండ్లు మరియు పూలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పెళ్లికాని యువతులు, సంతానం లేని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కోరికలు నెరవేరాలని ప్రార్థించారు.నాగుల పంచమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఆలయంలో భక్తులు పాల్గొన్నారు.

